**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 30.11.2018.**

# <u>పదవీవిరమణ పొందిన అడ్మిన్ డి.సి.పి శ్రీ జె.బ్రహ్మారెడ్డి ఐపిఎస్ గారికి ఆత్మీయ వీడ్కోలు</u>

విజయవాడ నగర పోలీస్ కమిషనరేట్‌లో అడ్మిన్ డి.సి.పిగా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య పాలనలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పోలీస్ శాఖ ద్వారా విశిష్ట సేవలందించి పదవీవిరమణ పొందిన డి.సి.పి శ్రీ జె.బ్రహ్మారెడ్డి ఐ.పి.ఎస్ (పరిపాలన)గారికి వీడ్కోళ్ళ అభినందన సభను ది.30.11.2018న నిర్వహించడం జరిగింది.

పోలీస్ కమిషనర్ కార్యాలయం నందు నిర్వహించిన అభినందన వీడ్కోల సభలో పదవీ విరమణ పొందిన **డి.సి.పి శ్రీ జె.బ్రహ్మారెడ్డి ఐ.పి.ఎస్ (పరిపాలన)గారిని** పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారు పూలమాలతో సన్మానించి, సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖ ద్వారా వివిద పదవులను అదిరోహించి కర్తవ్య పాలనలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు మరియు సిబ్బందికి సమర్ధవంతమైన విశిష్ట సేవలు అందించినందుకు అభినందించడం జరిగింది.

వీడ్కోళ్ళ అభినందన కార్యక్రమంలో విజయవాడ నగర క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్, లా & ఆర్డర్ డిసిపి-2 శ్రీ వెంకటప్పల నాయుడు, ట్రాఫిక్ డిసిపి శ్రీ రవిశంకర్ రెడ్డి, సి.ఎస్.డబ్ల్యూ డిసిపి శ్రీమతి ఉదయ రాణి, సీటీ స్పెషల్ బ్రాంచ్ ఏడిసిపి శ్రీ ఎల్.టి.చంద్రశేఖర్, సీటీ స్పెషల్ బ్రాంచ్ ఏసిపి శ్రీ ఎస్.రమేష్ బాబు, నగరంలోని ఏ.సి.పిలు శాంతి భద్రతలు, ట్రాఫిక్, సి.ఎస్.డబ్ల్యూ మరియు విజయవాడ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీ యమ్.సోమయ్య, సంఘ సభ్యులు, పదవీవిరమణ చేసిన పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులు, సహచర ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

-- xx --